సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way
సంపుటి : 02 | సంచిక : 155 | ఆదివారం, 26 అక్టోబర్ 2025



3 లో

## రైతు వ్యతిరేక విధానాలపై
# ఉద్యమించాలి

- కపాస్ కిసాన్ యాప్‌తో సీసీఐని నీరు మార్చడమే
- పత్తికి క్వింటాకు రూ.10,075 ఇవ్వాలి
- ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి








## జాగృతి కవిత..
# జనం బాట

- నిజామాబాద్ నుంచి పర్యటన షురూ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల బాణాలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనం బాట' కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించారు. 'రైతన్నలకి ఎకరాకి రూ.50 వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారు..' అంటూ కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

2



# జాగృతి కవిత.. జనం బాట

- నిజామాబాద్ నుంచి పర్యటన షురూ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం
- భారీగా తరలివచ్చిన ప్రజలు



**నిమాజామాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనం బాట' కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో ఆమె పర్యటించారు. 'రైతన్నలకి ఎకరాకి రూ.50 వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడు ఇస్తారు..' అంటూ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు. 'నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు.. ఎంపీగా ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన జిల్లా. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే..'జాగృతి జనం బాట'ను ప్రారంభించాను..' అని పేర్కొంది. 'ఉత్సాహంతో తనను స్వాగతించి అక్కున చేర్చుకున్న నిజామాబాద్ జిల్లా ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు, ఘన స్వాగతం పలికిన యువతకు నిండు హృదయంతో కృతజ్ఞతలు తెలుపుతున్నాను. అంతేకాదు, నిజామాబాద్ లో తన ఓటమికి కుట్ర జరిగింది..' అని కూడా కవిత ఈ సందర్భంగా వెల్లడించారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా తాను 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనకు ఇక్కడి నుంచే బయలుదేరుతున్నట్లు కవిత ప్రకటించారు.





# సీనియర్ జర్నలిస్ట్ కు పరామర్శ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన సీనియర్ జర్నలిస్టు సిద్దయ్య గౌడ్ ను సహచర జర్నలిస్టులు కమ్మగాని రమేష్ గౌడ్ (గోపా పాలకుర్తి మండల అధ్యక్షుడు), ధీరావత్ శ్రీను నాయక్ (ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నేత) శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాద వివరాలపై ఆరా తీసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. సిద్దయ్య గౌడ్ తన జర్నలిజం వృత్తిలో అనేక మందికి సుపరిచితులు, సన్నిహితులు కావడంతో వేగంగా ఆరోగ్యంగా కోలుకోవాలని జర్నలిస్టులు కోరారు.






# గుప్తనిధుల అక్రమ తవ్వకాలు

- ఏడుగురి అరెస్ట్



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం భీమదేవరపల్లి ముల్కనూర్ గ్రామ పరిధిలోని కటామోని గుండు వద్ద గుప్తనిధుల కోసం అక్రమ తవ్వకాలు జరిపిన ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్, ముల్కనూర్ పోలీస్ సంయుక్త దాడిలో ఈ అరెస్టులు జరిగాయని టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. కొద్ది రోజులుగా గ్రామ పరిసర ప్రాంతాల్లో రాత్రివేళల్లో కొందరు అనుమానాస్పద తిరుగుతుండగా గమనించిన పోలీసులు గూఢచార సమాచారంపై నిఘా ఉంచారు. శుక్రవారం రాత్రి టాస్క్ ఫోర్స్ బృందం గ్రామానికి సమీపంలోని ఖాళీ పొలంలో దాడి చేయగా, అక్కడ గుప్తనిధులు తవ్వడానికి ప్రయత్నిస్తున్న ఏడుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పోలీసులు నిందితుల వద్ద నుండి సుమారు రూ.3 లక్షల విలువైన ఆధునిక మెటల్ డిటెక్టర్, ఒక క్రెటా కారు, ఒక ట్యాబ్, అలాగే ఏడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ పరికరాలను వారు భూగర్భ నిధులను గుర్తించడానికి ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని ఏసీపీ తెలిపారు. ప్రాథమిక విచారణలో నిందితులు వివిధ ప్రాంతాల్లో ఇలాంటి తవ్వకాలకు ప్రయత్నించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వీరి వెనుక ఉన్న ప్రధాన నిర్వాహకుడిని గుర్తించే దిశగా విచారణ కొనసాగుతోంది. ఇక ఈ ముఠాకు చెందిన మరో వ్యక్తి తప్పించుకున్నాడని, అతడి కోసం గాలింపు కొనసాగుతోందని టాస్క్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. గుప్తనిధుల పేరిట తవ్వకాలు చట్ట విరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.




# పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి

- మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు తమ పాఠశాల అవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఉమెన్ జనగామ ఎన్ఎస్ఎస్ యూనిట్ వారు 7 రోజులు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జనగామ మండలం శామీర్ పేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో క్యాంపు నిర్వహించారు. శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.అరుణ కుమారి, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ తో కలిసి పాఠశాల ఆవరణలోని కలుపు మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, నాయకులు కాంసాని భాస్కర్ రెడ్డి , సాదం మధుసూదన్, కరోబర్ పాషా, రాజు పాల్గొన్నారు.



# రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- **కపాస్ కిసాన్ యాప్‌తో సీసీఐని నీరు మార్చడమే**
- **పత్తికి క్వింటాకు రూ.10,075 ఇవ్వాలి**
- **ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యుడు జూలకంటి**

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** ‘ కేంద్ర ప్రభుత్వ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు ఉధృతం చేయాలి. కపాస్ కిసాన్ యాప్ అమలు ద్వారా సీసీఐని నీరుగార్చేందుకు కేంద్రం కుట్ర పన్నుతుంది. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం గిట్టుబాటు ధరలు పత్తికి క్వింటాకు రూ.10,075 చెల్లించాలి..’ అని మిర్యాలగూడ మాజీ శాసన సభ్యుడు, ఆలిండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పుచ్చకాయల కృష్ణా రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సదస్సు శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ 2014లో అధికారంలో వచ్చిన నాడు స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేస్తామని హామీ ఇచ్చి నేడు దానిని తుంగతులో తొక్కి రైతును భూమికి దూరం చేయాలనే కుట్రలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకునే పరిస్థితి లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకునే విధంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పత్తి రైతు సంఘం రాష్ట్ర కోకన్వీనర్ మూఢ్ శోభన్ మాట్లాడుతూ తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. పత్తిలో తేమ శాతాన్ని 8 నుంచి 12 శాతం ఉన్నదాన్ని 10 నుంచి 15 శాతానికి మార్చాలని, రైతులను ఆదుకోవడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని లేనియెడల పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ భూక్యా చందు నాయక్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, పత్తి రైతుల సంఘం జిల్లా నాయకులు మంగ బీరయ్య, చిలుకూరి రాము, వాంకుడోత్ కోబల్, ఎం.కనకాచారి, జి రామన్న, చిలుక బాల్‌రెడ్డి, ఎర్రనాయక్ షేక్, సైదా సుధాకర్, చల్ల నరసింహారెడ్డి, చింతల రజనీకాంత్, కొప్పుల రజిత, ప్రసాద్, వెంకట్ మావో, రమావత్ మీటియా నాయక్, మాచర్ల సారయ్య, పయ్యాముల బిక్షపతి, నక్క యాకయ్య, కుమారస్వామి, బోడ రాములు, బెల్లంకొండ వెంకటేష్, జాటోత్ శ్రీను నాయక్, ఎల్లేష్, ఉపేందర్, రవీందర్ రెడ్డి, రాజవ్వ, బచ్చు శ్రీలత, గురజాల లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థమైన సేవకు గుర్తింపు ఉంటుంది

- **జనగామ డీఐఈఓ కల్లూరి జితేందర్ రెడ్డి**
- **ఇంటర్ విద్యా అధికారికి అభినందనలు**



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఇంటర్ విద్యా అధికారి కల్లూరి జితేందర్ రెడ్డిని ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. శనివారం జనగామ కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా జనగామ జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత అయిన దేవరుప్పల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరి జితేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకేషనల్ అధ్యాపకులు బిల్లా శంకర్ మాట్లాడుతూ రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కోర్టులలో పోరాడుతున్న విషయాలను డీఐఈఓ కు తెలియజేశారు. సాంక్షన్ పోస్టులు లేవు అనే కారణంతో తమకు అన్యాయం జరిగిందని పెద్ద మనసుతో తమను ఆదరించాలని కోరారు. జనరల్ ఫౌండేషన్ కోర్స్ ఒప్పంద అధ్యాపకులు మరిపెల్లి రవి ప్రసాద్ మాట్లాడుతూ ఒకేషనల్ లో చదివిన విద్యార్థులు ఇటీవల గ్రూప్ వన్ ఆఫీసర్లుగా నిలిచారని పేద విద్యార్థులను తీర్చిదిద్దడంలో గత రెండు దశాబ్దాలుగా కష్టపడుతున్న తాము రెగ్యులరైజేషన్ కు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా రవి ప్రసాద్ డిఐఈఓ ను కోరారు. ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకుల రాష్ట్ర మీడియా బాధ్యులు కదిర రవీందర్ మాట్లాడుతూ ఒకేషనల్ విభాగంలో సింగిల్ పోస్ట్ తో అధ్యాపకులు చాలా ఇబ్బంది పడుతున్నారని కొన్ని కళాశాలలో జి ఎఫ్ సీ లెక్చరర్లు కూడా లేరని పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జిఎఫ్సి సబ్జెక్టుకి గెస్టు లెక్చరర్స్ ను నియమించాలని కోరారు. సకాలంలో తమకు జీతాలు చెల్లిస్తున్న ఇంటర్ విద్య అధికారులకు, డిఐఈఓ కార్యాలయ సిబ్బంది కన్నా వినయ్ కుమార్‌కు ఈ సందర్భంగా ఒప్పంద అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్లూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు. నిస్వార్థమైన సేవ ప్రతి ఒక్కరిని జీవితంలో ఉన్నతంగా నిలబెడుతుందని, ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న వృత్తికి న్యాయం చేస్తే అది సమాజానికి మంచి ఫలితాలను అందిస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం, ఇంటర్ విద్య కమిషనర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయటంతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన ఒప్పంద అధ్యాపకులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఒకేషనల్ మహిళా ఒప్పంద అధ్యాపకురాలు పోలేపాక ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి
# యువకుడు మృతి



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** మండలం పటేల్‌గూడెం చెరువులో ఓ యువకుడి మృతదేహం లభించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా రాజపేట మండలం నెమలి గ్రామానికి చెందిన అనంథోజు ప్రశాంత్ (23) అనే యువకుడు తన అక్క ఇంటికి పటేల్‌గూడెం గ్రామానికి వచ్చాడు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోవడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై లింగాలఘణపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎస్ఐఆర్ జాతితా
# పక్కగా ఉండాలి

**చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ బెన్షలోమ్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేయాలి

- యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గురుకులంలో పదో తరగతి విద్యార్థిని వర్షిత ఆత్మహత్య ఘటనపై యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పాఠశాలను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రిన్సిపాల్ వేధింపులే విద్యార్థిని మృతికి కారణమని ఆరోపిస్తూ, వెంటనే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భోజనాలు నాసిరకంగా ఉన్నాయని, ప్రశ్నించిన విద్యార్థినులను టార్గెట్ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. క్యాటరింగ్ కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాణ్యతలేని ఆహారం వడ్డిస్తున్నారని, తల్లిదండ్రులను హాస్టల్‌లోకి అనుమతించడం లేదని విమర్శించారు. వర్షిత చదువులో మేటి విద్యార్థినిగా ఉండగా, ఆమె మరణం పూర్తిగా యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల జరిగిందని రాజేష్ నాయక్ అన్నారు. ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్, సంబంధిత ఫ్యాకల్టీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వంగర గురుకులాన్ని సందర్శించి విద్యార్థినిల సమస్యలను తెలుసుకోవాలని, ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. మృతి విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల మనోజ్, ఉపాధ్యక్షులు జయకృష్ణ, జ్ఞానేశ్వర్, మనోజ్, శశి, మహేష్, కోటేష్, సన్నీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవం

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని నిర్వహించారు. 30 మంది అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలు, నిత్యవసర సరుకులు, వస్తువులను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 సెంటర్లలో 600 మంది అనాథ వృద్ధులకు బాలవికాత సేవా సంస్థ ఆధ్వర్యంలో చేయూతనందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా 150 మంది వికలాంగులైన పిల్లలు, 1500 మంది అనాథ పిల్లలకు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ అండగా ఉంటూ చదివిపిస్తోందన్నారు. మొత్తం రెండు లక్షల మంది మహిళ సభ్యులతో 350 గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్క ఆధ్వర్యంలో, దాతల సహకారంతో గత 40 సంవత్సరాలుగా వృద్ధులు, వితంతువులు, అనాథ పిల్లలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



## ఉప ఎన్నికలో విజయం మనదే..

- మాజీ మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు ఖాయమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు. శనివారం జీహెచ్ఎంసీ కార్పొరేటర్ దేదీప్య రావుతో కలిసి కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఓటర్ కి గతంలో మన కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసింది.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుంది.. వివరించాలన్నారు. ఈ ఉప ఎన్నికలో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# జనగామ బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

**జనగామ, మన చౌరాస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో వివిధ కుల సంఘాలు ఏకమై బీసీ జేఏసీ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. బీసీ సంఘం అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అడక్ కమిటీ చైర్మన్‌గా సెవెల్లి సంపత్, వైస్ చైర్మన్‌గా ధర్మపురి శ్రీనివాస్, సలహాదారులుగా డా. కల్నల్ భిక్షపతి, కంచ రాములును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లా బీసీ జేఏసీ తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాలకు దిక్సూచిగా పని చేయబోతోందని తెలిపారు. ఈ సమావేశంలో 20కి పైగా బీసీ కుల సంఘాలు పాల్గొనగా ప్రతీ కుల సంఘం నుంచి ఒక ప్రతినిధిని జిల్లా స్టీరింగ్ కమిటీలో భాగస్వామ్యం కల్పించారు. రాబోయే రోజుల్లో స్టీరింగ్ కమిటీ నిర్ణయం మేరకు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్, ముఖ్య నాయకులు మంగళంపల్లి రాజు, జాయ మల్లేష్, పండుగ హరీష్ ముదిరాజ్, కొత్తపల్లి అభినాష్, ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# వంగర పీఎస్‌లో ఓపెన్ హౌస్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా, సీపీ ఆదేశాల మేరకు వంగర పోలీస్ స్టేషన్‌లో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ సేవలు, పనితీరు, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, డయల్ 100 సేవలు, భరోసా సెంటర్, షీ టీమ్‌లు, ఫ్రెండ్లీ పోలీసింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సమాజ పరిణామాలను అర్థం చేసుకోవడం, పోలీస్ స్టేషన్ పనితీరు తెలుసుకోవడం అవసరమని అధికారులు సూచించారు. కార్యక్రమంలో వంగర ఎస్సై జి.దివ్య, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రానికి చెందిన నూక అనసూర్య అనారోగ్యంతో మరణించగా ఆమె పార్థివ దేహానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతురాలి కుమారుడు శివునిపల్లికి చెందిన మాధురి ఫెర్టిలైజర్స్ దుకాణం యజమాని నూక రమేష్ ను పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు తెల్లకుల రామకృష్ణ ఆధ్వర్యంలో మృతురాలి రెండు నేత్రాలను హైదరాబాద్ లోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్‌కు దానం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# ఎల్ఓసీ అందజేసిన నాగపురి కిరణ్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండనాగారం గ్రామ పద్మశాలి సామాజిక వర్గ కుటుంబానికి చెందిన రాపెల్లి మోకాళ్ల మార్పిడి సమస్యతో బాధపడుతుండగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ రూ.1.50 లక్షల ఎల్ ఓ సి అదేశారు. బాధితుడి సమస్యను బీసీ సంక్షేమ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి వెళ్లగా ఆయన స్పందించి ఎల్‌వోసీ మంజూరు చేశారని కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ను మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్, నాగపురి కిరణ్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.